GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 245 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 04-2025 | పేజీలు : 3

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

- 40 మంది సేఫ్




**టీ మీడియా, మార్చి3 ,అన్నవరం :**

కాకినాడ జిల్లా అన్నవరం ఘాట్ రోడ్డులో తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఘాట్ రోడ్డులో బ్రేక్ ఫెయిలై అదుపు తప్పిన పెళ్లి బృందం బస్సు డివైడర్, విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఆగిపోయింది. సత్యగిరిపై ఆదివారం రాత్రి వివాహం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి రాజమహేంద్రవరం నుంచి పెళ్లి బృందం బస్సులో వెళ్లారు. వివాహం అనంతరం బస్సులో 40 మంది రాజమండ్రి బయల్దేరారు. ఘాట్ రోడ్డు మలుపు వద్ద ఈ వాహనం బ్రేక్ ఫెయిల్ కావడంతో డ్రైవర్ అప్రమత్తం అయ్యాడు. ప్రమాదం జరగకుండా అదుపు చేసేందుకు డివైడర్‌ను ఢీ కొట్టాడు. పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని బస్సు ఢీ కొంది. ఆందోళన చెందిన పెళ్లి బృందం బస్సు నుంచి కిందికి దిగిపోయారు. ప్రమాదంలో అంతా సురక్షితంగా ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు.

# జలాల విషయంలో జోక్యంకు హామీ

- కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ భేటీ
- కృష్ణాజలాలు, ప్రాజెక్టుల అనుమతులపై చర్చ





**టీ మీడియా, మార్చి3 ,న్యూఢిల్లీ :**

కృష్ణాజలాలు సహా గోదావరి ప్రాజెక్టులపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్? పాటిల్‌తో దిల్లీలో చర్చలు జరిపారు. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సీఆర్? పాటిల్‌తో రేవంత్‌రెడ్డి సమావేశం కాగా పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు భేటీ తర్వాత వెల్లడించారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ రికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని స్పష్టం చేశారు. ప్రధానంగా కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని, గోదావరికి సంబంధించి నికర జలాల వాటాలు తేల్చిన తర్వాతే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్తో భేటీ అయ్యారు.

### ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశాలివే..

కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు ( పక్షపాతంగా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్‌కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసింది. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉంది. కాబట్టి న్యాయంగా కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణకే కేటాయించాలి. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ తీవ్రంగా నష్టపోతోంది. ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకు పోయింది. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలి. అందుకోసం కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలి. అవసరమైతే టెలీమెట్రీ యంత్రాలకు అయ్యే ఖర్చు భరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారు. కానీ ఇదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారు. అలాగే సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు కూడా అనుమతులు ఇవ్వలేదు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం , సాంకేతిక సలహా మండలి నుంచి అవసరమైన అనుమతులు వెంటనే ఇప్పించాలి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకానికి కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు , కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతులు పొందలేదు. దీనిని నిలిపివేయాలి. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలను తేల్చాలి. గోదావరిపై తెలంగాణ తలపెట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ సహా చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలి. గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు వెంటనే మంజూరు చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో రాష్ట్రం నష్టపోయే పరిస్థితి ఉంది. గతంలో కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌనిల్స్‌లోనూ ఏపీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఎటువంటి చర్చ జరగలేదు. పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలి. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలి. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రమే అనుమతులు ఇప్పించాలి" అని ముఖ్యమంత్రి గారు కేంద్ర జల్‌శక్తి మంత్రికి వివరించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి గారు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్రానికి స్పష్టం చేసినట్టు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ , రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా , సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్ , ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ , రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి గారు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

**ట్రైబ్యునల్ విచారణ త్వరగా పూర్తికి అంగీకారం**

తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలకు సంబంధించి ట్రైబ్యునల్-2లో విచారణ త్వరగా పూర్తిచేయాలని కోరామన్న ఉత్తమ్ పాలమూరు రంగారెడ్డి, సీతారామ సాగర్, సమ్మక్క సారక్క ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు.

ఈ ప్రాజెక్టులకు ఏఐబీపీ లేదా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి నిధులివ్వాలని కోరామన్నారు. మోనికుంట వాగు, చిన్నకాళేశ్వరం, ఛనాఖా-కొరటా ప్రాజెక్టులకు కూడా నిధులివ్వాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కృష్ణా ప్రాజెక్టుల్లో వెంటనే టెలీమెట్రీలు ఏర్పాటుచేయాలని కోరగా వెంటనే ప్రక్రియ చేపడుతామన్నారని చెప్పారు. కృష్ణా జలాల వినియోగంలో రోజువారీ జోక్యం చేసుకోడానికి, ట్రైబ్యునల్ విచారణ త్వరగా పూర్తి చేయడానికి ఒప్పుకున్నారని తెలిపారు.

## ఆలస్యమైనా...అనుమతిస్తాం

- ఇంటర్ బోర్డ్
- రాష్ట్రవ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు



**టీ మీడియా, మార్చి 3 , హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సుమారు పది లక్షల మంది విద్యార్థులు రాయనున్న ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. తొలిసారిగా హాల్? టికెట్లపై క్యూఆర్? కోడ్ ముద్రించారు. దీని సాయంతో ఎగ్జామ్ సెంటర్ ఎక్కడ ఉందో సులభంగా తెలుసుకోవచ్చు. జిల్లా కేంద్రాలకు చేరిన ప్రశ్నాపత్రాలు : రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్మీ?డియట్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 ఫ్లయింగ్ స్క్వాడ్, 124 సిట్టింగ్ స్క్వాడ్స్?ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రశ్నా పత్రాలు, ఆన్సర్ షీట్లు జిల్లా కేంద్రాలకు చేరాయని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమన్వయం చేసుకుంటూ పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు.

### గ్రేస్‌టైమ్ ఉంటుంది

ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామన్న తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్లను ఇంటర్ బోర్డ్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు 8.45 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరిన కృష్ణ ఆదిత్య.. ఒకటి, రెండు నిమిషాలు ఆలస్యమైన వారిని సైతం అనుమతిస్తామని స్పష్టం చేశారు.

## తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు

- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**టీ మీడియా, మార్చి3 , అమరావతి :**

తిరుపతిలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్?ను సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. దాదాపు రూ. 1000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ద్వారా సుమారు 2000 మందికి ఉపాధి లభించనుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్ రూపుదిద్దుకుంది. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్ పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని సీఎం తెలిపారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టబడిన స్కేలబుల్ మోడల్‌ను రాష్ట్రంలోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని సీఎం చంద్రబాబు చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో భాగంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగని వెల్లడించారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో 10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందని సీఎం అన్నారు. శిలాజ ఇంధనాలపై రాష్ట్రం ఆధారపడటం తగ్గించడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. 195 టన్నుల ఆక్సిజన్ విడుదల: గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయని చెప్పారు. విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్ దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి అనువైందని చంద్రబాబు తెలిపారు. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుందని రానున్న రోజుల్లో దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుందని సీఎం వివరించారు. 2012లో స్థాపించిన హీరో గ్రూపు పునరుత్పాదక ఇంధన విభాగం హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ పవన, సౌర, హైబ్రిడ్ ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తోంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా, 2030 నాటికి సామర్థ్యాన్ని 30 జీడబ్ల్యూకి పెంచడానికి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధంగా ఉంది. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌశిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఓట్లకు 36 గంటలు

- పట్టభద్రుల ఓట్ల లెక్కింపునకు 3 రోజులు




**టీ మీడియా, మార్చి 3 , హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలోని 3 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించి కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్గొండలోని వేర్ హౌసింగ్ గోదాములో కౌంటింగ్ కేంద్రాలను నెలకొల్పారు. చెల్లుబాటైన ఓట్లలో 50 శాతానికి పైగా వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే విజేత ఎవరో తేలకపోతే కౌంటింగ్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది. నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు,మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో తేలని ఫలితం. ఫలితం కోసం రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తున్న అధికారులు,ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో కొనసాగుతున్న ఎలిమినేషన్ ప్రక్రియ. ఇప్పటివరకు మొత్తం 13 మంది అభ్యర్థులు ఎలిమినేట్నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్-కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీకరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో టీచర్స్ ఎమ్మెల్సీ కౌంటింగ్,కరీంనగర్: ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద అభ్యర్థుల ఆందోళన,చెల్లుబాటు కాని ఓట్లకు ఈసీ బాధ్యత తీసుకోవాలని అభ్యర్థుల డిమాండ్. చెల్లుబాటైన ఓట్లలో 50 శాతానికి పైగా వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటన

## అత్యవసరంగా పిల్లల్ని కనండి

### తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్ కీలక విజ్ఞప్తి



**టీ మీడియా, మార్చి 3, చెన్నై :**

తమిళనాడు ప్రజలకు సీఎం ఎంకే స్టాలిన్ కీలక విజ్ఞప్తి చేశారు. తమిళనాడు ప్రజలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్న కుటుంబ నియంత్రణ చర్యలు ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉంచాయని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తమిళనాడు రాష్ట్రం 8 ఎంపీ స్థానాలను కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఆలస్యం చేయకుండా తన విజ్ఞప్తి మేరకు వెంటనే పిల్లల్నికనాలని పిలుపునిచ్చారు. కాగా, గతంలోనూ స్టాలిన్ ఇలాంటి విజ్ఞప్తే చేశారు. రాష్ట్ర ప్రజలు ఎక్కువ మంది పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 16 రకాల సంపదలకు బదులుగా 16 మంది పిల్లలను కనాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టామన్నారు. దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం**

దక్షిణాది రాష్ట్రాల్లో డీలిమిటేషన్సెగ రాజుకుంటున్నది. వచ్చే పార్లమెంట్? ఎన్నికల నాటికి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్రం భావిస్తోంది. కేంద్రం అనుసరించబోతున్న ఈ విధానంపై దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అదే జరిగితే దక్షిణాది

మిగతా 3లో..

## 14 వేల అంగన్‌వాడీ పోస్టులకు ముహూర్తం ఫిక్స్

- మంత్రి సీతక్క వెల్లడి



**టీ మీడియా, మార్చి 3,హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క గుడ్‌న్యూస్ చెప్పారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదా నంలో లక్ష మందితో సభ నిర్వహిస్తామని తెలిపారు. ఇదే రోజు 14,236 అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. మొత్తం పోస్టుల్లో అంగన్‌వాడీ టీచర్ పోస్టులు 6,399, హెల్పర్ పోస్టులు 7,837 ఉన్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై శనివారం మంత్రి సీతక్క సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

మార్చి 8న పరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందిస్తామని, పలు రాష్ట్రాల్లో చేపట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. కాగా అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు కనీసం ఇంటర్ పాసై ఉండాలన్న నిబంధన ఈసారి ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. అలాగే ఈ పోస్టుల భర్తీకి వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లు నిండిన వివాహిత మహిళలు మాత్రమే అర్హులు. నోటిఫికేషన్ వచ్చాక ఆసక్తి కలిగిన వివాహిత మహిళలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

# కాంగ్రెస్ పార్టీవి కక్ష్య పూరిత రాజకీయాలు

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




**టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ భవన్ లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీవి కక్ష్య పూరిత రాజకీయాలు చేస్తుంది. పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్. పండిన పంటలు, పండించిన రైతులే సాక్ష్యంఅన్నారు. పాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. పాలమూరును పూర్తి చేసి నిబద్ధత, చిత్తశుద్ధిని చాటుకోవాలి.అబద్ధాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింధన్నారు. వనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదు .వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టు కుంటున్నారు .కేసీఆర్ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి. అక్కడ జరిగిన అభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తికి మెడికల్ కళాశాల మంజూరు చేశారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. అవి ఇప్పుడు నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నాయి. వాటికి తిరిగి శంకుస్థాపన చేయడం విడ్డూరంఅన్నారు. రూ.21 కోట్లతో ఐటీ టవర్ కు కేటీఆర్ శంకుస్థాపన చేస్తే దాని శిలాఫలకం పగలగొట్టి తిరిగి సీఎంతో శంకుస్థాపన చేయడం సమంజసమా ?అసలు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు ? నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నారు ? సీఎంఓ అధికారులు ఏం పనిచేస్తున్నారు ? గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన వనపర్తి బైపాస్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు పనులను నిలిపివేశారు. రూ.120 కోట్ల ఎస్ డీ ఎఫ్ పనులను నిలిపివేశారు .దానికి చెందిన అన్ని సాక్ష్యాలు ఉన్నాయి.వనపర్తికి తలమానికం అయిన రాజప్రసాదాన్ని రాజు రాజా రామేశ్వర్ రావు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి అప్పటి ప్రధాని నెహ్రూ ద్వారా ప్రారంభింపచేశారు. ఆ తర్వాత అది ప్రభుత్వ కళాశాలగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో ప్రాచుర్యం పొందింది . అక్కడ చదివిన వారు ప్రపంచ దేశాలలో ఉన్నారు.శిథిలావస్థకు చేరిన కళాశాల, కళాశాల వసతిగృహాల నిర్మాణం కోసం కేటీఆర్ తో రూ.22 కోట్లతో శంకుస్థాపన చేశాం .వనపర్తికి జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాల వచ్చి మూడేళ్లు అవుతుంది. మొదటి దశలో ఏడు కోట్ల పనులు చేపట్టాం. రెండో దశ పనులను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసింది.దేశంలోనే తొలిసారి బీసీ వ్యవసాయ డిగ్రీ కళాశాలలు కేసీఆర్ ని ఒప్పించి కరీంనగర్, వనపర్తిలో ఏర్పాటు చేశాం. వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టాలను సవరించి వీటిని ఏర్పాటు చేశాం. అది ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుంది.

వనపర్తిలో నిర్మించిన 3200 డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించింది కనిపించలేదా ? కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయం, వనపర్తి రహదారుల విస్తరణ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల నిర్మాణాలు కనిపించ లేదా? రాష్ట్రానికి ముఖ్యమంత్రి లాగా కాకుండా రాజకీయ పార్టీలో రెబల్ కార్యకర్తలా రేవంత్ వ్యవహరిస్తున్నాడు.మమ్మల్ని రాజకీయాలు కలుషితం చేశాం అని చెప్పడం ఆశ్చర్యకరం. తనకు చిన్నారెడ్డి ఆదర్శం అని రేవంత్ రెడ్డి చెప్పుకున్నాడు మరి చిన్నారెడ్డికి ఏఐసీసీ ఇచ్చిన టికెట్ అమ్ముకున్నారని చిన్నారెడ్డే చెప్పారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నేళ్లయింది ? డీసీసీ కార్యాలయాన్ని జూపల్లి క్రిష్ణారావు తగులబెట్టింది వాస్తవం కాదా ?వనపర్తి సభలో రూ.500 సిలిండర్ వస్తుందా ? అని రేవంత్ అడిగితే రావడం లేదని సభలోనే మహిళలు చేతులు ఎత్తి చెప్పారు. ఒక్క వనపర్తినియోజకవర్గంలోనే 15,185 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంది.కొన్నాళ్లక్రితం జిల్లాల ఏర్పాటుకు హేతుబద్దత లేదు అని, ఒక్క నియోజకవర్గంతో జిల్లాను ఏర్పాటు చేస్తారా ? అని వనపర్తి జిల్లాను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఎగతాళిగా మాట్లాడాడు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు రిజర్వ్ వార్డు కేటాయించాలి

**టీ మీడియా మార్చి3, ఆత్మకూరు :**



ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో దళితుల జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం 1500 జనాభా ఉండడం జరిగింది. జనగణన జరిగి 14 సంవత్సరాలు అవుతుంది కనుక ఇప్పుడు సుమారు 2000 పైన దళితుల జనాభా ఉంది కనుక మున్సిపాలిటీ కేంద్రంలో జనాభా ధమాష ప్రకారం దళితులకు ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రెండు ఎస్సీ రిజర్వుడు వార్డు కౌన్సిలర్ సీట్లు కేటాయించబడాలి. కానీ ఒక్క వార్డు కౌన్సిల్ సీటు కూడా లేకపోవడం వల్ల దళితులకు చాలా అన్యాయం జరిగింది కాబట్టి ఇక ముందు రాబోవు మున్సిపల్ ఎలక్షన్లలో జనాభా దామాషా ప్రకారం ఆత్మకూర్ మున్సిపాలిటీ పట్టణంలో మాకు రెండు ఎస్సీ రిజర్వ్ వార్డ్ కౌన్సిలర్ కేటాయించాలని. అలాగే దళితులు అత్యధికంగా ఉన్న ఐదో వార్డును ఎస్సీ రిజర్వుడు చేయాలని తెలియజేస్తున్నాం ఆత్మకూరు గ్రామపంచాయతీ అయినప్పటి నుండి ఇప్పటివరకు ఆత్మకూర్ మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా సర్పంచ్ ఎస్సీ రిజర్వ్ రాలేదు. ఇప్పుడు మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా మున్సిపాలిటీ చైర్మన్ ఎస్సీ రిజర్వుడు రాలేదు ఇక ముందైన రాబోవు మున్సిపాలిటీ ఎలక్షన్లలో మున్సిపల్ చైర్మన్ ఎస్సి రిజర్వ్ చేయాలని ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు సంతకాల సేకరణ చేస్తున్నారు

# నిధుల పేరుతో హంగామా చేసిన ప్రభుత్వం

- పార్టీల కండువాలు మార్చిన చరిత్ర సిఎంది
- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



**టీ మీడియా, మార్చి 3,వనపర్తి బ్యూరో :**
బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ 1000 కోట్ల నిధుల పేరుతో హంగామా చేసిన ప్రభుత్వం శంకుస్థాపనలు మాత్రం ? 550 కోట్లకే పరిమితమయ్యాయని విమర్శిస్తూ పనులు ఎంత కాలంలో పూర్తి చేస్తారు చెప్పకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని విమర్శించడం బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని సాధారణ రైతు కుటుంబం నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగారని రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని పార్టీల కండువాలు మార్చిన చరిత్ర నీదని ఓటుకు నోటు కేసులో ఏ క్షణంలోనైనా తీర్పు వస్తే జైలుకు వెళ్లాల్సిన నీవు కిషన్ రెడ్డి మీద విమర్శలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది శ్రమజీవులుల్ ఆచూకీ లేక వారం రోజులైనా బాధ్యతగల ముఖ్యమంత్రి సందర్శించడానికి సమయం దొరకలేదని పదివేల కోట్లు అప్పుకు కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ కొరకు కిషన్ రెడ్డి ఇంటికి పోయి బతిమిలాడిన విషయాన్ని మరిచిపోవద్దని కిషన్ రెడ్డి లేకపోతే మామునూరు ఎయిర్పోర్ట్ రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం హైదరాబాద్ మెట్రో గిరిజన విశ్వవిద్యాలయం రామగుండం ఎరువుల కర్మాగారం పసుపు పసుపు బోర్డు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటయ్యాయి అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని కిషన్ రెడ్డి పై చేసిన విమర్శలకు వెంటనే బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ , బాసెట్టి శ్రీను బండారు కుమారస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్ , గడాల గోపీనాథ్ యాదవ్,రాజశేఖర్ గౌడ్, నవీన్ చారి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని నిరసన

**టీ మీడియా మార్చి3, ఆత్మకూర్ :**



అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గ్రామకంఠానికి సంబంధించిన కోట్లాది రూపాయలు విలువగల భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని అమరచింత యువకుడు రాజు సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన నిరసన చేపట్టారు. కొంతమంది నాయకులు ట్రస్ట్ పేరిట కందకం భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ విషయంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఈ కందకం భూమి ప్రభుత్వానిదే అని మున్సిపల్ కమిషనర్ చెప్పారు. కానీ ఇప్పటివరకు ఆ భూమిపై ప్రభుత్వ భూమి అనే సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదని మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఈ విషయంపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.





## ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో :**
గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రిని, వెటర్నరీ ఆస్పత్రులను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని రికార్డ్ బుక్ లను తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు , గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని తెలిపారు.

### దశదిన కర్మకు హాజరు

వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి తల్లి కమలమ్మ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారు .ఈ కార్యక్రమంలో మెంటేపల్లి రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, మార్చి3, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందాన్నారు. మహిళల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందాన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- పైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**టీ మీడియా,మార్చి 3,మంచిర్యాలబ్యూరో :**
మంచిర్యాల నీలకంఠేశ్వర హాస్పిటల్స్ చారువాక ట్రస్ట్ భవనంలో సోమవారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు తంగళ్ళపల్లి వెంకటేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో లక్షలాదిమంది వృత్తిదారు లు వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి అన్ని వాగ్దానాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కామారెడ్డి బీసీ డెకరేషన్ రజక వృత్తిదారులకు ఇచ్చినటువంటి హామీలలో వృత్తి ఆధునికరణ, ఉపాధి కల్పన మోడ్రన్ మేకనైజింగ్ లాండ్రీల నిర్మాణం,అదేవిధంగా వృత్తిదారులకు 10 లక్షల వరకు ఆర్థిక సహకారం పథకం,వృత్తిదారులందరికీ పెన్షన్,రజక ఫెడరేషన్ కు పాలకవర్గ నిర్మాణం, రజకుల రక్షణ చట్టం వీటన్నింటిని వెంటనే అమలు చేయాలని పైళ్ళ ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు మాట్లాడుతూ... మార్చి నెల మొత్తం వృత్తిదారులు ఎదుర్కొన్నటువంటి సమస్యల పైన ఇంటింటి సర్వే అదే విధంగా సమస్యల పైన మండల గ్రామస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయాలని ఇందులో రజకులు అందరు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు,గంగరాజుల రామచంద్రం,నడిగోట తిరుపతి,జిల్లా సహాయ కార్యదర్శి పైతారి ఓదేలు,ముషికే చందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగెపు హనుమంతు, జాలిగాపు రాజేశ్వరి, తరిగొప్పుల భాగ్య,తోట కళావతి,కంచర్ల శ్రీనివాస్, పున్నం సమ్మయ్య, పాయిరాల రమేష్, కొండపర్తి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.




## యోగ అసనా సిటీలీగ్‌లో ఎంపీ, ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 3, మేడ్చల్ :**
దూలపల్లి లోని ఎస్ టీ మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజ్ లో తెలంగాణ యోగసాన స్పోర్ట్స్ అసోసియేషన్ అండ్ ఖేలో ఇండియా ఆధ్వర్యంలో జరిగిన యోగఅసనా సిటీ లీగ్ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులుమేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగసాన స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, ఎస్ టీ మార్టిన్ కాలేజ్ యాజమాన్యం సిబ్బంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకుపుస్తకాలు పంపిణి

**టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో :**



గోపాలపేట మండలం జయన్న తిరుమలపురం గ్రామంలో ప్రభుత్వ స్కూల్ లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు, ఆటలలో కూడా రాణించాలి అని తెలియచేశాడు. అనంతరం స్కూల్ పరిసరాలను పరిశీలించడం జరిగింది.


## క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ

- మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్

**టీ మీడియా, మార్చి 3, మేడ్చల్ :**




అనాథరైజ్డ్ లేఅవుట్ల యందలి ప్లాట్లు, అనాథరైజ్డ్ లేఔట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని ప్రభుత్వం జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపినారు.మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ లో తెలియజేసి తమ సందేహాలను నివృత్తి చేసుకొనగలరని తెలుపుతూ ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ లో 25% రాయితీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు



## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కి ఆహ్వానం

**టీ మీడియా, మార్చి 3, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు తమ అభిమాన నేత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 3, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 126 డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ కమిటీ ధర్మ కర్త బుచ్చి రెడ్డి కుమారుని వివాహ విందులో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న, శ్రీధర్ రెడ్డి, వేణు , రవీందర్, అరుణ్, శ్రీనివాస్ చరి , అడ్డు, సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మబండ వరకు171 కె

- జీడిమెట్ల డిపో మేనేజర్

**టీ మీడియా, మార్చి 3, మేడ్చల్:**




మహదేవపురం, ఎల్లమ్మబండ ప్రజల సౌకర్యార్థం, ప్రస్తుతం ఉన్న (గాజులరామారం మార్గం) 05-03-2025 నుండి ఎల్లమ్మబండ వరకు పొడిగించబడుతోంది. దీని ప్రకారం, మార్గం సంఖ్య 171%%కి సవరించబడింది అని జీడిమెట్ల బస్సు డిపో మేనేజర్ కె. ఆంజనేయులు తెలిపారు అదేవిధంగా గాజులరామారం నుండి ప్రయాణించే ప్రయాణీకులు అప్‌డేట్ చేయబడిన ప్రయాణ సమాచారం కోసం గమ్యం యాప్‌లో సవరించిన రూట్ 171 వై కోసం వెతకవలసిందిగా కోరారు.



# మాధవరెడ్డి ఉచిత వైద్య సేవలకు గౌరవం

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 3 , వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక చొరవతో ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన పనులు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కు జిల్లెల మాధవ రెడ్డి పేరు పెట్టారు .ఈ సందర్భంగా చిన్నారెడ్డి విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ కాశిం నగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలకు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని పేర్కొన్నారు.కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల మాధవరెడ్డి(కాశిం నగర్ )లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని చిన్నారెడ్డి తెలిపారు.బీ8 నుంచి రామన్న గట్టు రిజర్వాయర్ కి నీళ్లు తెచ్చి అక్కడి నుంచి మూడు మూడు లిఫ్టుల ద్వారా ప్రాంత రైతన్నలకు సాగునీరు అందిస్తామని అన్నారు. మొదటి లిఫ్టు ద్వారా కాసిం నగర్ కు 1000 ఎకరాలకు సాగునీరు అందుతుందని రెండో లిఫ్ట్ దత్తాయపల్లి అంజరగిరి కి 1000 ఎకరాలకు సాగునీరు అందుతుందని మూడో లిఫ్ట్ జయన్న తిరుమలాపురంజయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి ఎకు 2000 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు.రేపటి నుంచి సర్వే పనులు శరవేగంగా మొదలవుతున్నాయని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు వనపర్తి నియోజకవర్గం ప్రముఖ డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి పేరు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన మాధవ రెడ్డి తన తల్లిదండ్రుల కోరిక మేరకు డాక్టర్ అయ్యారని అన్నారు. పుట్టి పెరిగిన ప్రాంతానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ ప్రతి ఆదివారం వనపర్తి లో ఉచిత వైద్య సేవలను అందించాలని అన్నారు.చివరి ఆయకట్టుకు సాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసి జిల్లెల మాధవరెడ్డి గారి పేరు పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,కమ్మర్ మియా, నందిమల్ల యాదయ్య, కోట్ల రవి సమద్ మియా, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, బాబా, రామేశ్వర్ రెడ్డి, కోళ్ల వెంకటేష్, మెంటే పల్లి రాములు, రణధీర్, సురేష్ గౌడ్, అబ్దుల్లా, వెంకటేష్, విజయ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోసాని కోసం పోటీపడుతున్న పోలీసులు

- పీటీ వారెంట్‌లతో జైలు వద్దకు క్యూ



**టీ మీడియా, మార్చి3 ,నరసరావుపేట :**

సినీ నటుడు, వైఎస్సార్సీపీ నేత పోసాని కృష్ణమురళిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 17 కేసులు నమోదయ్యాయి. ఆయా పోలీసు స్టేషన్లకు సంబంధించిన పోలీసులు పీటీ వారెంట్లు సిద్ధం చేస్తూ, పోసానిని అదుపులోకి తీసుకునేందుకు పోటీ పడుతున్నారు. తాజాగా 3 జిల్లాలకు చెందిన పోలీసులు పోసానిని అదుపులోకి తీసుకునేందుకు వచ్చారు. రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు ఇచ్చారు. గుంటూరు జిల్లా నరసరావుపేట, అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతపురం గ్రామీణ పోలీసులు రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు.మేం కోర్టు అనుమతి తీసుకున్నాం, ముందుగా మాకే పోసాని కృష్ణమురళిని అప్పగించాలి' అంటూ నరసరావుపేట పోలీసులు జైలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పోసానికి తీసుకెళ్లేందుకు వారు వాహనాలు సైతం సిద్ధం చేసుకుని ఉదయమే రాజంపేట సబ్ జైలు వద్దకు చేరుకున్నారు. ఒకేసారి 3 స్టేషన్ల పోలీసులు పీటీ వారెంట్లు తీసుకురావడంతో పోసానిని ముందుగా ఎవరికి అప్పగించాలనే విషయంపై జైలు అధికారులు ఉన్నతాధికారులతో సమాలోచనలు చేశారు. ఇందుకు సంబంధించిన నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు.బీఎన్?ఎస్ యాక్ట్ సెక్షన్ 153, 504, 67ల కింద నరసరావుపేటలో పోసానిపై గతంలో కేసు నమోదైంది. పోసానిని అప్పగించడానికి ముందు రాజంపేట సబ్ జైలు అధికారులు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె నొప్పి ఉందని చెప్పడంతో వైద్యులను పిలిపించి పరీక్షలు చేయించారు. అయితే ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పడంతో నరసరావుపేట పోలీసులకు పోసానిని అప్పగించారు.కాగా గత 2024వ సంవత్సరం 14వ తేదీన పోసాని కృష్ణమురళిపై గుంటూరు జల్లా నరసరావుపేట రెండో పట్టణ పోలీసుస్టేషన్లో టీడీపీ నాయకుడు కొట్టా కిరణ్ పిర్యాదు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?లపై పోసాని కృష్ణమురళి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాజాగా పీటీ వారెంట్?పై పోసానిని అదుపులోకి తీసుకున్నారు.సినీ రంగంలో కులాలు వర్గాల మధ్య చిచ్చుపెట్టేలా అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగాలపైన ఓబులవారిపల్లె పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు పంపించారు. ఇప్పుడు ఇదే అంశాలపైన వివిధ పోలీస్ స్టేషన్?లలో కేసులు నమోదు కాగా, పీటీ వారెంట్?లపై పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు.




# ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్

**టీ మీడియా, మార్చి 3,వినాయక నగర్ ( నిజామాబాద్ ) :**

నిజామాబాద్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంపై సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి వద్దనుంచి లంచం తీసుకున్న సబ్ రిజిస్ట్రార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై సోమవారం ఉదయం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజును సదరు వ్యక్తి వద్ద నుంచి రూ. 10 వేలు లంచం తీసుకున్నాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.



# ఆస్తి కోసం కన్నతల్లిని పొడిచి చంపిన కొడుకు

**టీ మీడియా, మార్చి 3,సంగారెడ్డి:**

మనవ సంబంధాలు మంటగలిసిపోతున్నాయి. ఆస్తుల కోసం అన్నదమ్ముల మధ్య గొడవలంటే సరే అనుకోవచ్చు, కానీ, నవమాసాలు మోసి, కనీ పెంచి ఇంత వాళ్ల వాళ్లను చేసిన తర్వాత కూడా ఆస్తి కోసం ఓ కొడుకు కన్నతల్లిని కడతేర్చాడు. ఈ ఘటన ఎక్కడో కాలు సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. కేవలం ఆస్తి కోసం తల్లితో గొడవపడిని ఓ 26 ఏళ్ల కొడుకు తల్లి అనే కనికరం లేకుండా కత్తితో విక్షణారహితంగా దాడి చేసి, ఆమె నిండు ప్రాణాలను బలగొన్నాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. కన్న కొడుకే ఆస్తి కోసం తల్లి పాలిట యముడైన ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని డివినోస్ విల్లాస్ లో రాధిక కుంటుంబం నివాసం ఉంటోంది.

ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డి (26) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలోనే ఆస్తి కోసం తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండేవాడు. సోమవారం తెల్లవారు జామున తల్లి రాధికతో ఆస్తి కోసం గొడవ పడిన కార్తీక్ విక్షణ కోల్పోయి కత్తితో దాడి చేశాడు. కొడుకు నుంచి ఊహించని ఈ పరిణామంతో ఆ తల్లి షాక్‌కు గురైంది. కార్తీక్ దాడిలో తీవ్రంగా గాయపడి, రక్తపు మడుగులతో ఉన్న రాధికను కుటుంబ సభ్యులు హుటాహుటిన నల్లగండ్ల లోని సిటిజన్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న కొల్లూరు పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడి కార్తీక్‌ను అదుపులోకి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం రాధిక మృతదేహాన్ని పటాన్‌చెరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



# మొరాయించిన గూడ్స్ రైలు

- 3 గంటల ప్రయాణికులకు తిప్పలు

**టీ మీడియా, మార్చి3 ,విజయనగరం:**

గూడ్స్ రైలు మొరాయించి అర్ధాంతరంగా ఆగిపోవడంతో పలు రైళ్లకు రాకపోకలు నిలిచి ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడిన ఘటన విజయనగరం జిల్లా డొంకినవలస వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే విశాఖ నుంచి రాయగడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు మధ్యాహ్నం రైల్వే స్టేషన్?లో ఇంజన్ మొరాయించడంతో నిలిచిపోయింది. ఈ కారణంగా బొబ్బిలి, సీతానగరం రైల్వే స్టేషన్లో పలు రైళ్లు నిలిచిపోయాయి.కొరాపుట్ – విశాఖపట్నం మధ్య నడిచే డీఎంయూ రైలు సుమారు 3 గంటలు బొబ్బిలి స్టేషన్?లో నిలిచిపోయింది. రాయగడ నుంచి గుంటూరు వెళ్లే విజయవాడ రైలు, అలాగే రాయగడ నుంచి విశాఖ వెళ్లే రైలు సీతానగరం రైల్వే స్టేషన్లో నిలిచిపోయాయి. ఈ రైళ్లు సూమారు 3 గంటలు ఆలస్యం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్పందించిన అధికారులు విశాఖ నుంచి ప్రత్యేక ఇంజన్ తీసుకొచ్చి గూడ్స్ రైలును తరలించారు. దీంతో రైలు రాకపోకలు యధావిధిగా నడిచాయి.

# మరో వెయ్యి కోట్ల అభివృద్ధి నిధులు

- శిఖండి రాజకీయాలు మానుకోవాలి
- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో :**

నెంబర్ 4 అని చెప్పుకున్న వ్యక్తిని నేల కేసి కొట్టిన నియోజకవర్గ ప్రజలు.కడుపులో కత్తెర్లు పెట్టుకున్న నాయకుల తీరు మారాలి.వనపర్తి నియోజకవర్గ చరిత్రలో మాజీ శాసనసభ్యుల పేర్లను చిరస్థాయిగా నిలిపాం. ముఖ్యమంత్రి సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. విలేకరుల సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.వనపర్తి నియోజకవర్గంలో 14 నెలల్లో 1000 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని త్వరలోనే మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతులు తీసుకురానున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మండల నాయకులకు, కళాకారులకు, మహిళలకు, యువకులకు, బహిరంగ సభ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్యేగా ఉత్తమ సేవలందించిన మాజీ శాసనసభ్యులు గుమ్మడం జయరాములు యాదవ్, ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య కు సముచిత స్థానం కల్పించేందుకు వారి పేర్లను ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, ప్రభుత్వ ఆసుపత్రిలకు పెడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఐటి టవర్ నిర్మాణానికి మంజూరీలు తీసుకొచ్చామని ప్రగల్బాల్ పలికిన నాయకులు అందుకు సంబంధించిన జీవోలను తీసుకురావడంలో ఎందుకు విఫలమయ్యారని ఆయన ప్రశ్నించారు.ఔటర్ రింగ్ రోడ్డుకు నిర్మాణానికి తామేదో శ్రమించి అనుమతులు తీసుకొచ్చామని చెప్పే నాయకులు అటవీ శాఖ అనుమతులు లేకుండానే రింగ్రోడ్డు ఎలా పూర్తవుతుందన్న ఆలోచన ఎందుకు చేయలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు కేవలం పేపర్ల మీద అభివృద్ధి చూపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కొత్త జీవోలతోనే పనులు ప్రారంభించామని పాత జీవోలపై పనులు ప్రారంభించేంత క్యారెక్టర్ మాకు లేదన్నారు.కేవలం 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి వనపర్తి నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించారని, కేవలం స్వార్ధ రాజకీయాల కోసం స్వలబ్ధికోసం పనులు చేపట్టారే తప్ప పూర్తిస్థాయి అభివృద్ధి పై దృష్టి సారించలేదని ఆయన విమర్శించారు.గతంలో చేపట్టిన పనులకు జీవోలు తెచ్చారని చెప్పే నాయకులు ఒక విషయం మర్చిపోయారని వారి హయాంలో చేపట్టిన గత పనులైనటువంటి కల్వకుర్తి ఎత్తిపోతలకు బొక్కలు కొట్టి తామే సాధించామని చెప్పడం సిగ్గుచేటు కాదా.. అని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.గొల్లపల్లి కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే ప్రభుత్వ అనుమతులను తీసుకొస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని ఒక్కో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం 20 లక్షలు నిధులు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వాకిటి ఆదిత్య, పె శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, గంధం శరవంద, రవి యాదవ్, లక్కాకుల సతీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరంగా పిల్లల్ని కనండి

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం భారీగా లాభపడతాయని ఐదు రాష్ట్రాల సీఎంలు, రాజకీయ పార్టీల నేతలు మండిపడుతున్నారు.

**జనాభా ఆధారంగా డీలిమిటేషన్ వద్దు..**

కేవలం జనాభా ఆధారంగా దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ సీట్లను నిర్ణయించరాదు అని కేంద్రాన్ని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్( ఇటీవలే కోరారు. ఒకవేళ అలాంటి ప్రయత్నం ఏదైనా జరిగితే, దాన్ని ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా తమ రాష్ట్రానికి ఎటువంటి అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. మా డిమాండ్ చాలా స్పష్టంగా ఉందని, కేవలం జనాభా ఆధారంగా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరగవద్దు అని, జనాభా నియంత్రణకు దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర చర్యలు తీసుకున్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు డీలిమిటేషన్ ద్వారా ఆ రాష్ట్రాలను శిక్షించవద్దు అని కేంద్రానికి స్టాలిన్ విజ్ఞప్తి చేశారు.

**ఎక్కువమంది పిల్లల్ని కనండి.. ఏపీ సీఎం**

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఇటీవలే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. జనాభా సమతుల్యతపై వృద్ధాప్య జనాభా ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కుటుంబాలు ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండాలని చంద్రబాబు కోరారు. ఇద్దరు లేదా అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వ్యక్తులు మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి అనుమతించే చట్టాన్ని తెచ్చేందుకు తమ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నదని వెల్లడించారు.

# గల్ఫ్ లో తెలంగాణ వాసి మృతి..

**టీ మీడియా, మార్చి 3,ఆర్మూర్:**



ఆలూర్ మండలంలోని గుత్ప గ్రామానికి చెందిన చలిగంటి మోహన్ గల్ఫ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు స్థానికులు సోమవారం తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పెట్టడంతో ఆటో డ్రైవర్ ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందిలతో పాటు అప్పులు అధికంగా కావడంతో ప్రయివేట్ ఫైనాన్స్ వాళ్ళకు నెలవారీ కిస్తూ చెల్లించడం ఇబ్బందిగా మారడంతో మోహన్ గత ఐదు నెలల క్రితం దుబాయ్ వెళ్లి అక్కడ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 23 తేది రోజు కారు ప్రమాదంలో మరణించడం జరిగిందని ఆటో డ్రైవర్స్ యూనియన్ గుత్ప నాయకులు గుమ్ముల నరేంద్ర తెలిపారు. చనిపోయిన రోజు నుండి సోమవారానికి వారం రోజుల తరువాత అయన స్వగృహం గుత్పకు మృతదేహం రావడంతో కుటుంబ సభ్యులతో పాటు ఊరు ఊరు కన్నీరు మున్నీరుగా విలపించాడం జరిగింది. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారని చాలా పేద కుటుంబం కావడంతో మోహన్ కుటుంబం రోడ్డున పడిందని ఆ కుటుంబాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, సలీం, గంగాధర్, రాజు,శీను,పాల్గొన్నారు.



# భార్య ఫోన్‌కు కిస్ ఎమోజీ

- ఇద్దరినీ నరికి చంపిన భర్త..!

**టీ మీడియా, మార్చి 3,పతనంతిట్ట :**

వాళ్లిద్దరూ భార్యాభర్తలు. వాళ్లకు పదేళ్లు, ఐదేళ్లు వయసున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి పక్కింట్లో తల్లి, ఓ పెళ్లికాని కొడుకు ఉన్నారు. ఇరుగుపొరుగు కలిసిమెలిసి ఉండేవారు. కానీ ముందుగా చెప్పుకున్న దంపతుల్లో భార్య ఫోన్‌కు వచ్చిన ఓ కిస్ ఎమోజీ రెండు నిండు ప్రాణాలను బలితీసుకుంది. భార్యపై అనుమానంతో భర్త ఆమెను, ఆమె స్నేహితుడి కొడవలితో నరికి చంపాడు. కేరళ ) లోని పతనంతిట్ట జిల్లా కలంజూరు ) గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. కలంజూరు గ్రామంలో బైజు (30), వైష్ణవి (28) అనే దంపతులు తమ పదేళ్ల, ఐదేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. వారి ఇంటి పక్కనే విష్ణు (30) అనే వ్యక్తి తల్లితో కలిసి ఉంటున్నాడు. రోజూ బైజుతో కలిసి విష్ణు పనికి వెళ్లేవాడు. రెండు కుటుంబాలు కలుపుగోలుగా ఉండేవి. ఈ క్రమంలో ఇటీవల వైష్ణవి ఫోన్‌కు విష్ణు ఫోన్ నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అందులో విష్ణు కిస్ ఎమోజీని పంపించాడు.అది చూసిన బైజులో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇంట్లో ఉన్న కొడవలి తీసుకుని భార్యపై దాడికి ప్రయత్నించాడు. భయంతో ఆమె పక్కనే ఉన్న విష్ణు ఇంట్లోకి పారిపోయింది. అయినా విడిచిపెట్టకుండా భార్యను వెంబడించిన బైజు ఆమెను బయటికి రావాలని ఆగ్రహంతో హెచ్చరించాడు. భయంతో ఆమె బయటకు రాలేదు. దాంతో బైజూనే ఇంట్లోకి చొరబడి ఆమె కొడవలితో దాడి చేశాడు. అడ్డుకోబోయిన విష్ణుపై కూడా కొడవలితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు.దాడి అనంతరం బైజు తన ఇంటికి వెళ్లి స్నానం చేసి బట్టలు మార్చుకున్నాడు. ఆ తర్వాత తన స్నేహితుడికి ఫోన్ చేసి హత్యల విషయం తెలిపాడు. బైజు స్నేహితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. అప్పటికే స్థానికులు వైష్ణవి, విష్ణులను ఆస్పత్రికి తరలించగా వారు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

# ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నిక

- పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీనివాసులు విజయం




**టీ మీడియా, మార్చి3 , విశాఖపట్నం :**

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం విజయం సాధించారు. తొలుత తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ముగిసింది. అనంతరం రెండో రౌండ్, మూడో రౌండ్?లో పలువురు అభ్యర్థులు ఎలిమినేట్ అయ్యారు. రెండో రౌండ్‌లో అభ్యర్థి శివప్రసాదరావు, మూడో రౌండ్‌లో అభ్యర్థి పద్మావతి ఎలిమినేట్ అయ్యారు.తొలి ప్రాధాన్యత ఓట్లలో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీనివాసులుకు 7,210 ఓట్లు, కూటమి, ఏపీటీఎఫ్ మద్దతు అభ్యర్థి రఘువర్మకు 6,845 ఓట్లు వచ్చాయి. అదే విధంగా యూటీఎఫ్ అభ్యర్థి విజయగౌరి 5,804 ఓట్లు సాధించారు. దీంతో తొలి ప్రాధాన్యత ఓట్లలో ఫలితం తేలలేదు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కించారు.రెండు, మూడు రౌండ్లలో పలువురు ఎలిమినేట్? అయ్యారు. రెండో రౌండ్‌లో అభ్యర్థి శివప్రసాదరావు, మూడో రౌండ్‌లో అభ్యర్థి పద్మావతి ఎలిమినేషన్ అయినట్లు అధికారులు ప్రకటించారు. కాగా ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో మ్యాజిక్ ఫిగర్ 10,068 ఓట్లు. నాలుగో రౌండ్ పూర్తయ్యే సరికి శ్రీనివాసులు 7,230, రఘువర్మ 6,859 ఓట్లు సాధించారు.అనంతరం నాలుగో రౌండ్‌లో రాధాకృష్ణ, ఐదో రౌండ్‌లో సత్యనారాయణ, ఆరో రౌండ్‌లో శ్రీనివాసరావు, ఏడో రౌండ్‌లో దుర్గాప్రసాద్, ఎనిమిదో రౌండ్‌లో సూర్యప్రకాష్ వరుసగా ఎలిమినేట్ అయ్యారు. మొత్తం 20,783 ఓట్లలో వెయ్యికి పైగా చెల్లని ఓట్లుగా నమోదు అయ్యాయి. మొత్తం 19,813 ఓట్లు లెక్కించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా రెండో ప్రాధాన్యత ఓట్లతో గాదె శ్రీనివాసులు విజయం సాధించారు.ఆమె ఎలిమినేషన్?తో శ్రీనివాసులు నాయుడు విజయం: శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో పలు రౌండ్లలో 8 మందిని అధికారులు ఎలిమినేట్ చేశారు. ఈ స్థానంలో మొత్తం 10 మంది బరిలో ఉండగా, ఎనిమిది మంది ఎలిమినేట్ అయ్యారు. చివరిలో పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు మ్యాజిక్ ఫిగర్ సాధించారు. దీంతో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై గాదె శ్రీనివాసులు నాయుడు రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు.

# దూకుతానని బెదిరించబోయాడు

- పట్టు తప్పి కింద పడిపోయాడు

**టీ మీడియా, మార్చి 3,గోదావరిఖని:**



తనను మద్యం వ్యాపారి వేధిస్తున్నాడని.. ట్యాంక్ పై నుంచి దూకుతానని బెదిరించాడు.. అప్పటికే మద్యం మత్తులో ఉన్నాడు.. దీంతో అందరూ అక్కడికి వచ్చి సముదాయించే ప్రయత్నం చేశారు.. పోలీసులు కూడా చేసుకున్నారు.. నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుండగా.. మద్యం మత్తులో ఉన్న అతను.. ఒక్కసారిగా పట్టు తప్పి కింద పడిపోయాడు. అందరూ చూస్తుండగానే ఈ సంఘటన జరిగింది. చావు బతుకుల మధ్య..ఆ వ్యక్తిని పోలీసులు హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు.వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన యతిరాజు చంద్రశేఖర్ అనే వ్యక్తిని మద్యం వ్యాపారి కులం పేరుతో తిట్టాడు.. దీంతో తాను చనిపోతానని అక్కడినుంచి వెళ్లాడు.. అనంతరం స్థానిక జవహర్ నగర్‌లో సింగరేణి స్టేడియం ప్రక్కన గల ప్రధాన వాటర్ ట్యాంకు పైకి ఎక్కి దూకుతానని హెచ్చరించాడు. దీంతో స్థానికులు తండోపతండాలుగా అక్కడికి చేరుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.. ఈ క్రమంలోనే.. గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు సైతం చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం కూడా చేశారు.ఈ క్రమంలోనే.. చంద్రశేఖర్ వాటర్ ట్యాంకు ఎక్కడానికి గల కారణాలు చెప్పే ప్రయత్నం చేస్తుండగానే%ౌ% మద్యం మత్తులో ఉండడంతో అంతలోనే అదుపు తప్పి అమాంతం కిందపడ్డాడు.. ప్రజలంతా చూస్తుండగానే వాటర్ ట్యాంక్ పై నుంచి కింద పడి చంద్రశేఖర్ కు తీవ్రగాయాలయ్యాయి.. అతని చేయి విరిగి తీవ్ర రక్తస్రావం జరిగింది.ప్రాణాపాయ స్థితిలో ఉన్న చంద్రశేఖర్ ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు తమ వాహనంలో హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన చూసిన వారంతా ఒక్కసారిగా ఆందోళన చెందారు.. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వెలుగులోకి దొంగ అఘోర రాసలీలలు

- వీడియో రిలీజ్ చేసిన బాధితురాలు

**టీ మీడియా, మార్చి 3,హైదరాబాద్:**



ఎంత మంది దొంగ బాబాలకు శిక్షలు పడుతున్నా.. కొంతమంది ఇంకా దారికి రావడం లేదు. ఎక్కడో ఒక చోట దొంగ బాబాలు పుట్టుకొస్తూనే ఉన్నారు. తాజాగా ఓ దొంగ అఘోర బాబా రాసలీలలు బయటికి వచ్చాయి. అఘోర పేరుతో రాజేష్ నాథ్ అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నాడు. అతని పేరు అఘోర బాబా రాజేష్ నాథ్‌గా చెప్పుకుంటున్నాడు. తాజాగా అతను ఇద్దరు అమ్మాయిలతో అసభ్యకర చాటింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఒక రూమ్ బుక్ చేశాను ముగ్గురం కలిసి కోరిక తీర్చుకుందామని చాటింగ్లో ఉంది. అయితే ఓ అమ్మాయి తన వ్యక్తిగత సమస్యలతో 2024 ఏప్రిల్ లో రాజేష్ నాథ్ వద్దకు వెళ్లింది. తన సమస్యలు చెప్పుకోని పరిష్కారం చెప్పమంటే.. నీ సమస్యలన్నీ తీరుస్తానని ఏప్రిల్ 20 నుంచి బాధితురాలితో రాజేష్ నాథ్ చాటింగ్ చేయడం ప్రారంభించాడు.చాటింగ్ లో వొంకర మాటలు మాట్లాడుతూ.. ఆ అమ్మాయి లైంగిక జీవితం గురించి ఆరా తీయడం మొదలుపెట్టాడు. ఒక న్యూడ్ వీడియో పంపి ఇలా చేయాలంటూ కూడా అసభ్యంగా చాట్ చేశాడు. తనకు జరిగిన అన్యాయంపై తాజాగా సెల్ఫీ వీడియో రిలీజ్ చేసింది బాధితురాలు. అఘోర బాబా రాజేష్ నాథ్ తనతో చేసిన చాట్ మొత్తాన్ని బయటపెట్టింది. రాజేష్ నాథ్ ని తనలా ఎవరూ మోసపోవద్దంటూ పేర్కొంది. అఘోర పేరుతో కమావంచన తీర్చుకుంటున్నాడు, చాలా మంది అమాయక అమ్మాయిలను ట్రాప్ చేశాడు, అందరినీ రాజేష్ నాథ్ భారీ నుండి విడిపించండి అంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. కాగా బాధితురాలు రిలీజ్ చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతోంది.